21వ అధ్యాయం

## వీలునామా నియమాలు

## ٢١ - بَابُ الْوَصَايَا

818. హ్జ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధంగా ఉపదేశించారు - "ఒక ముస్లిం ఏదైనా వస్తువు గురించి వీలునామా వ్రాయాలని సంకల్పించు కున్నప్పుడు (వెంటనే వ్రాయాలి). రెండు రాత్రులు గడచిపోయినా వీలునామా వ్రాయకుండా దాన్ని అలాగే ఉంచటం అతనికి ఏమాత్రం శోభించదు."

(బుఖారీ, ముస్లిం)

(٨١٨) عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُمَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَا حَقُّ امْرِئٍ مُسْلِمٍ لَهُ شَيْءٌ يُرِيدُ أَنْ يُوصِيَ فِيهِ، يَبِيتُ لَيْلَتَيْنِ إِلاَّ وَوَصِيَّتُهُ مَكْتُوبَةٌ عِنْدَهُ». مُتَّفَقٌ عَلَيْهِ.

### సారాంశం

'వీలునామా' అనేది ఎల్లప్పుడూ లిఖిత రూపంలో ఉండాలని ఈ హదీసు ద్వారా స్పష్టమవుతున్నది. వారసత్వ పంపకాలకు సంబంధించిన ఆయత్ అవతరించక పూర్వం

వీలునామా వ్రాయటం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అయ్యేది. అయితే వారసత్వ పద్ధతిని తెలిపే దైవవాక్యం అవతరించిన మీదట ఈ వీలునామా రద్దయింది. అంటే దివ్య ఖుర్‌ఆన్ నిర్ధారించిన వాటాల ప్రకారం మృతుని ఆస్తిని పంచుకోవలసి ఉంటుంది. అయితే ఆస్తిపరుడైన ప్రతి ఒక్కడూ ఒక నిర్ణీత భాగాన్ని తాను తలచుకున్న వారి పేరున 'వీలు' వ్రాయగలడు. ఉదాహరణకు : - కొడుకు జీవించి ఉండగా మనవడికి ఇవ్వవలసిన అవసరం లేకపోయి నప్పటికీ అతని చదువు సంస్కారాల నిమిత్తం, పర్యవేక్షణ నిమిత్తం మూడో వంతు ఆస్తిని ఇవ్వమని 'వసీయతు' చేయవచ్చు.

(٨١٩) وَعَنْ سَعْدِ بْنِ أَبِيْ وَقَّاصٍ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللّٰهِ! أَنَا ذُوْ مَالٍ، وَلاَ يَرِثُنِيْ إِلاَّ ابْنَةٌ لِّيْ وَاحِدَةٌ، أَفَأَتَصَدَّقُ بِثُلُثَيْ مَالِيْ؟ قَالَ: لاَ، قُلْتُ: أَفَأَتَصَدَّقُ بِشَطْرِهِ؟ قَالَ: لاَ، قُلْتُ: أَفَأَتَصَدَّقُ بِثُلُثِهِ؟ قَالَ: اَلثُّلُثُ، وَالثُّلُثُ كَثِيرٌ، إِنَّكَ أَنْ تَذَرَ وَرَثَتَكَ أَغْنِيَاءَ خَيْرٌ مِّنْ أَنْ تَذَرَهُمْ عَالَةً يَتَكَفَّفُونَ النَّاسَ. مُتَّفَقٌ عَلَيْهِ.

819. హజ్రత్ సాద్ బిన్ వఖ్ఖాస్ (రజి) కథనం : "ఓ దైవప్రవక్తా (సఅసం)! నేను ధనవంతుణ్ణి. వారసుల్లో నాకు ఒక్కగా నొక్క కూతురు మాత్రమే ఉంది. అందు చేత నేను మూడింట రెండొంతుల ఆస్తిని దానంగా ఇవ్వవచ్చా?" అని అడిగాను. "ఇవ్వకూడదు" అని ఆయన (సఅసం) అన్నారు. "మరి నా ఆస్తిలో అర్థభాగం దానం చేయనా?" అని నేను మళ్లీ అడిగాను. "చేయకూడదు" అని ఆయన (స) బదులిచ్చారు. "పోనీ (మూడింట) ఒక వంతు దానంగా ఇవ్వవచ్చునా?" అని నేను సందేహం వెలిబుచ్చగా, "ఇవ్వవచ్చు. అయితే ఆ ఒక వంతు కూడా ఎక్కువే. నీ వారసులు ప్రజల ముందు చేతులు చాపి ముష్టెత్తు కునేలా వారిని నిరుపేదలుగా, నిరాధారులుగా చేసి వెళ్ళటంకన్నా వారిని స్థితిమంతులుగా వదలి వెళ్ళడం ఎంతో మంచిది" అని ఆయన (సఅసం) సమాధానమిచ్చారు. (బుఖారీ, ముస్లిం)

## సారాంశం

ఆస్తిపరుడు గరిష్ఠంగా మూడింట ఒక వంతు ఆస్తిని మాత్రమే వేరితరులకు వీలు

వ్రాయగలడని ఈ హదీసును బట్టి బోధపడుతున్నది. ఒకవేళ అంతకన్నా ఎక్కువగా వీలు వ్రాయడానికి హక్కుదారులు మనస్ఫూర్తిగా అనుమతిస్తే అది వేరే విషయం. కాని హక్కుదారులను కాకుండా వేరితరులకు అధికంగా దానధర్మాలు చేయటం వాంఛనీయం కూడా కాదు. సాధ్యమైనంత వరకు వారసులను మంచి స్థితిలో వదలి వెళ్ళాలి. వారు ఇతరుల ముందు చేయి చాపవలసిన హీన స్థితి ఏర్పడకుండా జాగ్రత్తపడాలి.

(٨٢٠) وَعَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهَا، أَنَّ رَجُلاً أَتَى النَّبِيَّ ﷺ، فَقَالَ: يَا رَسُولَ اللّٰهِ! إِنَّ أُمِّي افْتُلِتَتْ نَفْسُهَا، وَلَمْ تُوصِ، وَأَظُنُّهَا لَوْ تَكَلَّمَتْ تَصَدَّقَتْ، أَفَلَهَا أَجْرٌ إِنْ تَصَدَّقْتُ عَنْهَا؟ قَالَ: نَعَمْ. مُتَّفَقٌ عَلَيْهِ، وَاللَّفْظُ لِمُسْلِمٍ.

820. హజ్రత్ ఆయిషా (ర.అన్హా) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) దగ్గరకు వచ్చి, "ఓ దైవప్రవక్తా (స)! నా తల్లి అకస్మాత్తుగా చనిపోయింది. కాని ఆమె వీలు తయారుచేయలేదు. (చనిపోయే ముందు) ఆమె గనక మాట్లాడి ఉంటే దైవమార్గంలో (తప్పక) దానం చేసి ఉండేదని నా అనుమానం. మరి నేనిప్పుడు ఆమె తరపున దానం చేస్తే ఆమెకు పుణ్యం చేరుతుందా?" అని సందేహం వెలిబుచ్చాడు. దానికి ఆయన (సఅసం) "చేరుతుంది" అని సమాధాన మిచ్చారు. (బుఖారీ, ముస్లిం - హదీసు వాక్యాలు మాత్రం 'ముస్లిం'లోనివి)

**సారాంశం**

తల్లిదండ్రులు 'వసీయతు' చేయకపోయినప్పటికీ, వారి తరపున వారి పిల్లలు గనక దానధర్మాలు చేస్తే అది వారి తల్లిదండ్రులకు చేరుతుందని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. వసీయతు లేకపోయినా మృతుల తరపున దానధర్మాలు చేయటం ధర్మసమ్మతమే.

(٨٢١) وَعَنْ أَبِي أُمَامَةَ الْبَاهِلِيِّ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللّٰهِ ﷺ يَقُولُ: «إِنَّ اللّٰهَ قَدْ أَعْطَى كُلَّ ذِي حَقٍّ حَقَّهُ.

821. హజ్రత్ అబూ ఉమామ బాహిలీ (రజి) కథనం : నేను దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధిస్తుండగా విన్నాను - "అల్లాహ్ ప్రతి హక్కుదారుని కోసం అతని హక్కును

فَلَا وَصِيَّةَ لِوَارِثٍ». رَوَاهُ أَحْمَدُ وَالْأَرْبَعَةُ إِلَّا النَّسَائِيَّ، وَحَسَّنَهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ، وَقَوَّاهُ ابْنُ خُزَيْمَةَ وَابْنُ الْجَارُودِ، وَرَوَاهُ الدَّارَقُطْنِيُّ مِنْ حَدِيثِ ابْنِ عَبَّاسٍ، وَزَادَ فِي آخِرِهِ: «إِلَّا أَنْ يَشَاءَ الْوَرَثَةُ»، وَإِسْنَادُهُ حَسَنٌ.

నిర్ధారించాడు. కాబట్టి ఇకమీదట ఏ వారసుని విషయంలో కూడా వీలు వ్రాయవలసిన అవసరం లేదు.'' (దీనిని అహ్మద్ మరియు 'నలుగురి'లో నసాయి తప్ప మిగిలినవారు ఉల్లేఖించారు - అహ్మద్, తిర్మిజీలు దీనిని 'హసన్'గా పేర్కొన్నారు. ఇబ్నె ఖుజైమ, ఇబ్నె జారూద్‌లు 'ధృఢమైనది'గా ఖరారు చేశారు) దారె ఖుత్నీ ఇబ్నె అబ్బాస్ (రజి) నుండి ఉల్లేఖించారు. చివరిలో ''అతని వారసులు కోరితే తప్ప!'' అనే వాక్యాన్ని అదనంగా చెప్పారు.

(٨٢٢) وَعَنْ مُعَاذِ بْنِ جَبَلٍ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «إِنَّ اللَّهَ تَصَدَّقَ عَلَيْكُمْ بِثُلُثِ أَمْوَالِكُمْ عِنْدَ وَفَاتِكُمْ، زِيَادَةً فِي حَسَنَاتِكُمْ». رَوَاهُ الدَّارَقُطْنِيُّ. وَأَخْرَجَهُ أَحْمَدُ وَالْبَزَّارُ مِنْ حَدِيثِ أَبِي الدَّرْدَاءِ، وَابْنُ مَاجَهْ مِنْ حَدِيثِ أَبِي هُرَيْرَةَ، وَكُلُّهَا ضَعِيفَةٌ، لَكِنْ قَدْ يَقْوَى بَعْضُهَا بِبَعْضٍ، وَاللَّهُ أَعْلَمُ.

822. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ఉపదేశించారు: ''మీ పుణ్యకార్యాలు ఎక్కువయ్యేందుకు, మీకు మరణ సమయంలో మూడింట ఒక వంతు ఆస్తిని దానం చేసే అనుమతిని ఇచ్చి అల్లాహ్ మీకు మేలు చేశాడు.'' (దీనిని దారె ఖుత్నీ ఉల్లేఖించారు - అహ్మద్, బజ్జార్‌లు అబూ దర్దా (రజి) ఆధారంగా ఈ హదీసును ఉటంకించారు. కాగా; ఇబ్నె మాజా అబూహురైర (రజి) ఆధారంగా ఉటంకించారు. అయితే ఈ ఉల్లేఖనాలన్నీ బలహీనమైనవే. అయినప్పటికీ అవి పరస్పరం బలం చేకూర్చేవిగా ఉన్నాయి) అల్లాహ్‌యే బాగా ఎరుగు.